DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, అక్టోబర్ 25, 2025



# దారి దోపిడీ

- ప్రధాన రహదారి కూడా వదల్లేదు
- కబ్జా చేసి షాప్ లు నిర్మించేశారు
- మిగిలిన రోడ్ ని వాహ నాలతో నింపేశారు..
- అడిగేవాడు లేదు.. అసలే ప్రమాద భరిత రహదారి
- అది కూడా ముయ్యడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది
- వాహనం కదలదు కదలితే ఆక్సిడెంట్

రోడ్ కి ఇరువైపుల చెట్లు నాటమని ప్రభుత్వం చెపితే చర్లలో మాత్రం రోడ్ కి ఇరువైపులా షాప్ లతో నింపేశారు. పట్టించుకోవాల్సిన పంచాయితీ సిబ్బందికి మామూళ్లు పుచ్చుకోవడం వల్ల వారి మీద చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు బలంగా వినిపిస్తూన్నాయి అసలే ఇసుక అక్రమ రావనతో ధ్వంసం అయిన రహదారికి ఇప్పుడు షాప్ ల పేరుతో మూసేస్తే వాహనాల రాకపోకలు నిలిచిపో తున్నాయి.

- చర్ల, డీడీ9 వార్త

4 లో





# జనంబాట కార్యక్రమం

- నిజామాబాద్ నుండి ప్రారంభం
- షెడ్యూల్‌ను ప్రకటించిన తెలంగాణ జాగృతి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరుగుతున్న "జనంబాట" కార్యక్రమం శనివారం నిజామాబాద్ పర్యటనతో ప్రారంభమవుతోంది అని శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజా సమస్యలను వినడానికి, ప్రజలతో నేరుగా మమేకం కావడానికి ఉద్దేశించిన ఈ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ జాగృతి ప్రకటించింది.

నిజామాబాద్, (డిడి9 వార్త)

6 లో

## జాగృతిలో కొత్త శక్తి!

- సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా అరిదె సదానందం
- రామగుండం నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగిన జాగృతి సీనియర్ లీడర్
- 13 ఏళ్ల అంకితభావ సేవలకు గుర్తింపుగా రాష్ట్ర స్థాయి బాధ్యతలు

7 లో



## అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని ఆత్మహత్య

- గురుకుల పాఠశాలలో విషాదం
- కన్నీరు మున్నీరుగా విలపించిన తల్లిదండ్రులు,తోటి విద్యార్థులు



6 లో

## డ్రగ్స్ నిర్మూలనపై విస్తృత ప్రచారం

- ప్రజల్లో చైతన్యం దిశగా పోలీసులు అడుగులు..
- దుర ఓబీ కంపెనీలో కార్మికులకు అవగాహన సదస్సు..
- డ్రగ్స్ మహమ్మారితో జీవితాలు చిన్నాభిన్నం
- కార్మికులందరూ డ్రగ్స్ నిర్మూలనకు ముందుకు రావాలి
- డిఎస్పి రవీందర్ రెడ్డి



6 లో

## పోలీసుల అదుపులో గంజాయి స్మగ్లర్?

- లక్ష రూపాయల విలువైన గంజాయి స్వాధీనం?
- చాప కింద నీరు లా విస్తరిస్తున్న గంజాయి వ్యాపారం
- గంజాయి రవాణాను అరికట్టాలని పోలీసులకు మండల ప్రజల విజ్ఞప్తి

7 లో





## ప్రభుత్వ స్థలాల కబ్జాపై చర్యలు తీసుకోవాలి

- ఏఎస్పి డిమాండ్
- దుమ్ముగూడెం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత
- '1/70' చట్టం ఉల్లంఘనపై ఆగ్రహం

3 లో

# విద్యతోనే సమాజంలో విలువ

చర్ల, అక్టోబర్ 24 (డిడి 9 వార్త)



విద్యార్థులు చదువుకొని ప్రయోజకులు కావాలని ఇందుకు గాను ఇప్పటి నుండే ఖచ్చితమైన ప్రణాళిక రూపొందించుకోవాలని న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ బొబ్బిలిపాటి రవికిరణ్ జన్మదినం సందర్భంగా మద్ది లక్ష్మి నరసింహారెడ్డి, పరిటాల సంతోష్ కుమార్ నేతృత్వంలోని మిత్రబృందం వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం నిలయ విద్యార్థులకు భోజన ఏర్పాట్లతో పాటు రెండు వాటర్ గీజర్లను అందచేసారు. ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తాము ఏమి కావాలో చిన్ననాటి నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ తనను ఎంతగానో ఆకట్టుకుందని అందుకే గతంలో పాదరక్షలు, స్కూల్ బ్యాగులను పంపిణీ చేసినట్లు తెలిపారు. మద్ది లక్ష్మి నరసింహారెడ్డి మాట్లాడుతూ స్నేహితుడు కిరణ్ అందించిన స్ఫూర్తితో జన్మదినం సందర్భంగా డబ్బు వృదా చేయకుండా విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వనవాసీ విద్యార్థులు రానున్న శీతాకాలంలో చలికి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో గీజర్లను అందచేసినట్లు చెప్పారు. కొమరం భీం విద్యార్థి నిలయం కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ వనవాసీ విద్యార్థులకు దాతలు అందచేస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగపరుచుకొని దాతల నమ్మకాన్ని వమ్ముచేయకుండా చదువుపై దృష్టిసారించి ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు. విద్యతోనే వినయం విధేయత వస్తుందని, కుటుంబంలో ఒక్కరు చదువుకొని జీవితంలో స్థిరపడితే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అందుకే తాను విద్యపై దృష్టిసారించి పేద విద్యార్థులకు సహకారమందించడంతో పాటు వారిని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. వనవాసీ సంస్థ ఏ ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం పొందదని, కేవలం దాతల ద్వారానే నడుస్తుందన్నారు. గిరిజనుల సంక్షేమం, విద్యార్థుల అభ్యున్నతి కొరకు పాటుపడే సంస్థకు దాతలు తమవంతు సహకారమందించి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, బొబ్బిలి పాటి రవికిరణ్, ముసలి సతీష్, అంబోజి సతీష్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.



# నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీ తో గెలిపించండి

- సీతక్క

జూబ్లీహిల్స్ ,అక్టోబర్24,(డిడి9 వార్త):

ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కొనసాగించేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని ,అందుకే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని,తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శుక్రవారం బోరబండ డివిజన్‌లోని ఎన్ ఆర్ ఆర్ పురం సైట్ 3 ప్రాంతంలో కార్పొరేటర్ ఎండీ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటి ప్రచారం సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు టీజీఐడీసీ చైర్మెన్, బోరబండ ఎలక్షన్ ఇంచార్జి మువ్వా విజయబాబు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఈ కార్యక్రమంలో చైర్మన్ శోభారాణి గారు, ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య గారు, కార్పొరేటర్ ముస్తఫా గారు, బాబా ఫసియుద్దీన్ గారి సతీమణి శ్రీమతి హబీబా సుల్తానా గారు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# రాధా హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, వంశీకృష్ణ శ్రీనివాస్

- ఏజన్సీ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి -- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

భద్రాచలం, అక్టోబర్ 25 (డీడీ9 వార్త)

భద్రాచలం, చర్ల రోడ్‌లోని పాత ఎల్ఐసి ఆఫీస్ పక్కన డాక్టర్ అలీనా శాంతి నూతనంగా ఏర్పాటు చేసిన రాధా హాస్పిటల్ ప్రారంభోత్సవం శుక్రవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, విశాఖపట్నం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరై, రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావు, వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ— భద్రాచలం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాధా హాస్పిటల్ ప్రారంభం కావడం సంతోషకరమని అన్నారు. ఈ హాస్పిటల్‌లో ఆధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యుల సేవలు అందుబాటులో ఉండటం వల్ల స్థానిక ప్రజలు ఎంతో ప్రయోజనం పొందుతారని వారు తెలిపారు. వైద్య సేవలను కేవలం వృత్తిగా కాకుండా సమాజ సేవగా భావించి ముందుకు సాగుతున్న డాక్టర్ అలీనా శాంతి మరియు ఆమె బృందాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అభినందించారు.

గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తాం గైనకాలజిస్ట్ డాక్టర్ అలీనా శాంతి రాధ హాస్పిటల్ వ్యవస్థాపకురాలు డాక్టర్ అలీనా శాంతి మాట్లాడుతూ — తమ హాస్పిటల్ ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజలకు కూడా నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారిని హాస్పిటల్ యాజమాన్యం శాలువాతో సన్మానించింది. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ కాంతారావు, డాక్టర్ సుబ్బరాజు, డాక్టర్ మోహన్ రావు, డాక్టర్ రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రం పనులను పరిశీలించిన కలెక్టర్ జితేష్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 24, డిడి9 వార్త**





లక్ష్మీదేవి పల్లి మండలం చాతకొండలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారుల హాజరు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పర్యవేక్షణ, విద్యా కార్యక్రమాల అమలు విధానాలను సమీక్షించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు నిర్వహిస్తున్న రికార్డులను జాగ్రత్తగా పరిశీలించి, పిల్లలకు సమయానికి ఆహారం, పాలు, గుడ్లు అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో ముచ్చటించారు. అదేవిధంగా, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు అందించే పోషకాహార పథకాలు సక్రమంగా అమలవుతున్నాయా అనే అంశంపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ భవనం పరిశుభ్రత, పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు, నేర్చుకునే సామగ్రి వాడకం వంటి అంశాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు పనితీరు ఆదర్శవంతగా ఉన్నాయి అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలు, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది కేంద్రానికి ప్రహరి గోడ ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టర్‌ను కోరగా, ఆయన వెంటనే హామీ ఇచ్చి త్వరలోనే గోడ నిర్మాణం చెప్పడతాము తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట అంగన్వాడి సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి : కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 24, డిడి9 వార్త**



జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల మేనేజ్‌మెంట్ పై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోగుల ఆరోగ్య భద్రత మరియు పర్యావరణ పరిరక్షణ కోసం ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల సక్రమ నిర్వహణ అత్యంత కీలకమని అన్నారు. ఆసుపత్రుల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను వర్గీకరించి, ప్రత్యేక కంటైనర్లలో నిల్వ చేయడం, వాటిని గుర్తించిన సర్టిఫైడ్ ఏజెన్సీల ద్వారా సమయానికి సేకరించి శాస్త్రీయంగా పారవేయడం అనివార్యమని కలెక్టర్ సూచించారు. ప్రతి ఆసుపత్రిలో బయో వ్యర్థాల నిర్వహణ బాధ్యత వహించే నోడల్ అధికారులు ఉండాలని, ప్రతిరోజు రికార్డులను సక్రమంగా నమోదు చేసి, నియమిత సర్టిఫైడ్ ఏజెన్సీకి అందచేయాలని ఆదేశించారు. అసుపత్రుల పరిశుభ్రత, వ్యర్థాల నిల్వ ప్రదేశాలు, సేకరణ విధానం, రవాణా వాహనాల శానిటేషన్ వంటి అంశాలపై పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని అన్నారు. పర్యావరణ కాలుష్యం నియంత్రణ మండలి (PCB) అధికారులు ఆసుపత్రులను తరచూ పరిశీలించి, బయో వ్యర్థాల నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు కూడా ప్రభుత్వ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం బయో వ్యర్థాల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలి. సిబ్బందికి శిక్షణలు ఇవ్వడం, రక్షణ పరికరాలను ఉపయోగించడం, వ్యర్థాలను క్రమపద్ధతిలో నిర్వహించడం తప్పనిసరి అని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఎంపీలు లేదా ఇతర వ్యక్తులు బయో వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో లేదా మున్సిపాలిటీ వ్యర్థాలతో కలిపినట్లయితే, కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై పెనాల్టీ విధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షణను ప్రయోగాత్మకంగా జిల్లాలో ఒక ప్రాంతంలో అమలు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు ఆసుపత్రులు, ఆర్ఎంపీల అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి, బయో వ్యర్థాల సురక్షిత నిర్వహణ, నియమావళి భద్రతా చర్యలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే, జిల్లావ్యాప్తంగా ఆసుపత్రులలో అవగాహన కల్పించేందుకు గోడపత్రికలను రూపొందించమని సూచించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన భద్రతా అధికారులకు ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి విజయలక్ష్మి, డిసిహెచ్ ఓ రవిబాబు, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ డీఈ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సుజాత, మణుగూరు మున్సిపల్ కమిషనర్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో వరి పంట క్షేత్రస్థాయి పరిశీలన..

**అక్టోబర్ 24 డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**



ఈరోజు కొంతమంది రైతుల ఫిర్యాదు మేరకు వెంకటాపురం మండలం ముత్తారం గ్రామంలోని వరి పొలాలను వెంకటాపురం మండలం వ్యవసాయ అధికారి N.నవీన్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరిగింది... ఈ సందర్భంగా గత రెండు నెలలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల కంకి నల్లి ఉధృతి వరిలో గమనించడం జరిగింది... దీనిని నివారించడానికి రైతులు స్పైరోమేసిఫెన్ 1 మిల్లీ లీటరు@1 లీటర్ నీటి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది... అంతేకాకుండా రైతులు వ్యవసాయ సంబంధం సలహాలు సూచనలకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని మరియు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారిక వాట్సఅప్ ఛానల్లో జాయిన్ అవ్వాలని దానిలో సమయానుకూలంగా రైతులకు పంటల తెగుళ్లు, చీడపీడల మీద సూచనలు సలహాలు అందిస్తారని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది ..ఇందులో మండల వ్యవసాయ అధికారి తో పాటు ఏఈఓ శ్రీ కన్య మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



# ప్రభుత్వ స్థలాల కబ్జాపై చర్యలు తీసుకోవాలి ఏఎస్పీ డిమాండ్

- **దుమ్ముగూడెం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత;**
- **'1/70' చట్టం ఉల్లంఘనపై ఆగ్రహం**

**దుమ్ముగూడెం, అక్టోబర్ 24 (డిడి 9 వార్త)**

ప్రభుత్వ స్థలములు 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరుల కబ్జాకు గురవుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందె మల్లుదొర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారులపై ఎల్.టి.ఆర్ (ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్) కేసులు నమోదు చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం దుమ్ముగూడెం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. లక్ష్మీనగరం పంచాయతీ పరిధిలోని బోయ వీధిలో గ్రామ కంఠానికి సంబంధించిన సర్వే నెంబర్ 1లో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అసైన్మెంట్ (ప్రభుత్వ) స్థలాలను కొందరు గిరిజనేతరులు ఆక్రమిస్తున్నారని మల్లుదొర ఫిర్యాదులో పేర్కొన్నారు.బహుళ అంతస్తులు కలిగి, ఎరువుల షాపు వ్యాపారం చేస్తూ ఏజెన్సీ వాసులను దోచుకుంటూ కోట్లకు పడగలెత్తిన ఒక గిరిజనేతర వ్యక్తి షెడ్యూల్డ్ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకోవడం పట్ల అధికారుల వైఖరిపై ఆయన ప్రశ్నించారు. "అక్రమంగా ఆక్రమించుకున్న గిరిజనేతరులను అధికారులు సమర్థిస్తున్నారా? సమాధానం చెప్పాలి," అని మల్లుదొర డిమాండ్ చేశారు. అట్టి అక్రమానికి గురవుతున్న ప్రభుత్వ స్థలాన్ని వెంటనే కాపాడే దిశగా అధికారులు చొరవ చూపాలని, కబ్జా చేసిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై ఎల్.టి.ఆర్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఏఎస్పీ ప్రతినిధులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కుంజా అశ్విన్, కురసం సంతోష్, శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు లాటరీ పద్ధతిలో నిర్వాహకుల ఎంపిక

**పెద్దపల్లి, అక్టోబర్ 24 (డీడీ9 వార్త):**



2025-27 సంవత్సరాల కోసం రామగుండం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 24 మద్యం దుకాణాలకు 474 దరఖాస్తులు రావడం తెలిసిందే. ఈ దుకాణాలకు నిర్వాహకుల ఎంపిక లాటరీ పద్ధతిలో జరగనుంది. లక్కీ డ్రా 27 అక్టోబర్ 2025 సోమవారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ అద్వర్యంలో స్వరూప్ గార్డెన్, బందంపల్లి, పెద్దపల్లి వేదికలో నిర్వహించబడుతుంది. దరఖాస్తుదారులు ఉదయం 9 గంటలకు వేదిక వద్ద హాజరు కావాల్సిందిగా రామగుండం ఎక్సైజ్ సీఐ మంగమ్మ ప్రకటనలో తెలిపారు.



# దారి దోపిడీ

- ప్రధాన రహదారి.. వాహనాలకు దారేది?
- డ్రైనేజీలను సైతం ఆక్రమించి నిర్మాణాలు
- విద్యుత్ స్తంభాలను వదలని వైనం

**చర్ల, అక్టోబర్ 24 (డిడి 9 వార్త )**

చర్ల బస్టాండ్ రోడ్డు అనగానే ప్రయాణికులు, వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రజలు రోడ్లపైకి వచ్చే పరిస్థితి లేదు. ఈ ప్రధాన రహదారి గుండానే అన్నీ ప్రాంతాలకు, గ్రామాలకు వెళ్లడానికి మార్గం, ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్ గడ్, పామేడ్, చర్ల మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ప్రతిరోజు వందల సంఖ్యలో వర్తక, వ్యాపార లావాదేవీల నిమిత్తం రాకపోకలు సాగిస్తూ ఉంటారు. అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాలైన తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం మరియు ఇతర కార్యాలయాలకు వస్తుంటారు. ప్రజలతో నిత్యం రద్దీగా ఉండేటటువంటి ప్రధాన రహదారిని కొంతమంది దుకాణ యజమానులు, వ్యాపారస్తులు ప్రజలు ఉపయోగించే రోడ్లను వారి అడ్డాలుగా మార్చుకొని డ్రైనేజీలను సైతం ఆక్రమించి ఆర్ అండ్ బీ శాఖ రోడ్లపైకి వారి దుకాణ సముదాయాలను విస్తరించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే విద్యుత్ శాఖ వారు ప్రజలకు విద్యుత్ అందించడం కోసం వేయించిన విద్యుత్ స్తంభాలను సైతం వదలడం లేదు. విద్యుత్ స్తంభాలకు ఆనించి షెడ్లు, పరదాలు కట్టడం మూలంగా పొరపాటున షార్ట్ సర్క్యూట్ సంభవించి ప్రమాదంలో ప్రజల ప్రాణాలకు ఏదైనా జరిగితే దానికి బాధ్యులు ఎవరు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరి దుకాణాలన్నీ రోడ్లమీదకు రాగా షాపుల ముందు నిలిపిన వాహనాలు, రోడ్ల పైన






ప్రయాణించే వాహనాలు దీనికి తోడు ఎడతెరిపి లేకుండా సంచరించే ఇసుక లారీలు మరియు భారీ వాహనాల కారణంగా వాహనాలు వెళ్లడానికి మార్గం లేకుండా పోయింది. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రోడ్డు నుండి వచ్చే వాహనాలు మరియు వెళ్లే వాహనాలకు మూలమలుపు ఒక ప్రమాదకర మలుపుగా మారింది. వాహనాలను రోడ్డు మధ్యలో అడ్డంగా నిలపడం వలన ఒకదానికొకటి కనిపించకపోవడం కారణంగా అవి ఢీకొని ఘోర ప్రమాదాలు చోటు చేసుకొని వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు వాహనదారుల మధ్య జరిగే ఘర్షణల కారణంగా ట్రాఫిక్ కు మరింత అంతరాయం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి కారణమైన షాప్ యజమానులకు వారికి కేటాయించిన స్థలంలో మాత్రమే వారు వ్యాపారాలు నిర్వహించాలని, దీనిని దృష్టిలో ఉంచుకొని దీనికి సంబంధించిన ఆయా శాఖ అధికారులు వారిపై తగు చర్యలు తీసుకోవాలని, తాత్కాలిక కంటి తుడుపు చర్యలు కాకుండా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజలకు మరియు వాహనదారులకు రోడ్లపైన ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, వారికి ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా అధికారులు తక్షణమే అక్రమంగా వ్యాపారాలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# మాత శిశు సంరక్షణ అధికారి ఆధ్వర్యంలో... ఫ్రైడే డ్రైడే... కార్యక్రమం

**అక్టోబర్ 24 డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

వెంకటాపురం మండల కేంద్రంలో గల తిప్పాపురం సబ్ సెంటర్ మరియు కొత్త గుంపు గ్రామాలలో.. వైద్యాధికారి భాస్కర్ ఆధ్వర్యంలో.. ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. గ్రామాలలో అంగన్వాడి పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది, కొత్త గుంపు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి.. గర్భవతి, బాలింతలను పరీక్షించి వారికి అవసరమైన మందులను అందజేయడం జరిగింది.. కంటి పోర సమస్య ఎవరికైనా ఉంటే ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. డ్రై డే కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యాధికారి భాస్కర్ మాట్లాడుతూ... ప్రజలు తమపరిసర ప్రాంతాలని పొడిగా ఉంచుకోవాలని ఇంటి చుట్టూ నీటి నిలువలను, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని.. దీని ద్వారా వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హెచ్.ఈ. ఓ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ స్ మోహన్ కృష్ణ, రాజేష్ ఆశా కార్యకర్తలు శిరీష, సమ్మక్క, రామక్క, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది..



# జర్నలిస్ట్ కుటుంబానికి సానుభూతి

- పూలమాలలతో నివాళులు

**పెద్దపల్లి, అక్టోబర్ 24 (డీడీ9 వార్త):**

గాంధీ నగర్ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ మేరుగు సుగుణమ్మ గుండెపోటుతో మృతి చెందటంతో, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆమె వ్యక్తిత్వానికి మరియు సేవలకు గౌరవం తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, వార్త పత్రిక సీనియర్ జర్నలిస్ట్ మేరుగు యాదగిరి, మేరుగు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తదుపరి ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, చిలుక సతీష్, వేగోలం అబ్బయ్య గౌడ్, ముస్త్యాల రవీందర్, డి. రాజయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, అంతటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# గుంతల రోడ్లపై సెల్ఫీ నిరసన

- ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకుల వినూత్న కార్యక్రమం
- తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్.

**అశ్వాపురం, అక్టోబర్ 24 (డిడి9 వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు గారి పిలుపు మేరకు, జిల్లాలో అధ్వాన్నంగా మారిన రహదారులపై నిరసన తెలియజేసేందుకు శుక్రవారం నాడు అశ్వాపురంలో 'గుంతలతో సెల్ఫీ డిజిటల్ క్యాంపెయిన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. అశ్వాపురం మండల కేంద్రం నుండి ఖమ్మం వైపు వెళ్లే ప్రధాన రహదారిపై నిరసనకారులు ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి, వర్షపు నీరు నిలిచి చెరువులను తలపిస్తుండటంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతలతో పాటు, దుమ్ము ధూళితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఈ గుంతల రోడ్ల వద్ద నిలబడి, మొబైల్ ఫోన్లలో సెల్ఫీలు తీసుకుని, తమ నిరసనను డిజిటల్ మాధ్యమాల ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా రవాణాకు అత్యంత ముఖ్యమైన ఈ రహదారి దుస్థితిపై అధికారుల నిర్లక్ష్యం తగదని, తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు భాగవతపు సతీష్, రాంబాబు, రమేష్, రామచందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్లు బాగు చేసే వరకు తమ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని వారు హెచ్చరించారు.



# హమాలీల ఆవేదనకు మండి పడిన ఏఐటియుసి

- నవంబర్ 12 తర్వాత సమ్మె తప్పదంటూ హెచ్చరిక!
- హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.ఎ.గౌస్
- గోదావరిఖని కూరగాయల మార్కెట్ హమాలీల సమస్యలపై గళమెత్తిన యూనియన్ నాయకులు

**పెద్దపల్లి, అక్టోబర్ 24 (డీడీ9 వార్త):**



గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పని చేస్తున్న హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచకుంటే నవంబర్ 12 తర్వాత సమ్మెకు పిలుపునిస్తామని ఏఐటియుసి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.ఎ. గౌస్ హెచ్చరించారు. శుక్రవారం గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో జరిగిన హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత అనేక సంవత్సరాలుగా హమాలీలకు పాత కూలీ రేట్లనే చెల్లిస్తున్నారు. జీవన వ్యయం పెరిగిన నేపథ్యంలో, కూలీలకు న్యాయమైన రేట్లు ఇవ్వాలని మూడు సంవత్సరాలుగా వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్‌కు మనం పునరావృతంగా విజ్ఞప్తి చేస్తున్నా స్పందన కనిపించలేదు అన్నారు. ఈ సమస్యపై ఇటీవల కరీంనగర్ జిల్లా లేబర్ అధికారి కార్యాలయానికి ఫిర్యాదు సమర్పించారని, ఈ అంశంపై జరిగిన చర్చలో లేబర్ అధికారి నవంబర్ 12న రెండు వర్గాల మధ్య చర్చ జరిపి సమస్య పరిష్కరించాలని సూచించారని పేర్కొన్నారు. లేబర్ కమిషనర్ సూచనల మేరకు నవంబర్ 12న వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ హాజరై, కూలీ రేట్లు పెంచే అంశంపై నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే 12వ తేదీ తర్వాత సమ్మె తప్పదని యూనియన్ తరపున హెచ్చరిస్తున్నాం," అని గౌస్ గారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, గాలిపెల్లి సతీష్, రాంచందర్, జానీమియా, బండారి రవి తదితరులు పాల్గొన్నారు. హమాలీలకు సరైన కూలీ రేట్లు ఇవ్వాలని, వారి కుటుంబాల జీవనోపాధిని కాపాడాలని యూనియన్ నాయకులు ప్రభుత్వ, కార్మికశాఖ అధికారులను కోరారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాగంటి సునీతమ్మ గెలుపు ఖాయం

- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాగంటి సునీతమ్మ గెలుపు కోసం ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులు మర్రి లక్ష్మణ్ బాబు.

**మంగపేట అక్టోబర్ 24(డీడీ 9వార్త)**

యూసిగూడ డివిజన్ వెంకటగిరి ఇన్చార్జి ములుగు జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు నాయకత్వాన మాగంటి సునీతమ్మ గెలుపు కోసం మాగంటి సునీతమ్మ బిడ్డలు మాగంటి అక్షర దిశర లతోపాల్గొని ప్రతి గడపకు ఇంటి ఇంటికి తిరిగి ప్రచాన్ని ప్రచారాన్ని నిర్వహించి తెలంగాణ జాతిపిత కెసిఆర్ నాయకత్వాన జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతమ్మ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో పాల్గొన్నార. ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణయ్య ఎండి వలీ బాబా వేల్పురి సత్యనారాయణ సాని కొమ్ము ఆదిరెడ్డి చిట్టిమల్ల సమ్మయ్య యలవర్తి శ్రీనివాసరావు కవ్వంపల్లి బాబు కొండూరి నరేష్ ఓదేలు అంకుష్ ప్రకాష్ రెడ్డి మరియు స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.





# పెద్దపల్లి పట్టణంలో డీఎంహెచ్ఓ డా. వి. వాణిశ్రీ సడెన్ ఇన్స్పెక్షన్

- లింగ నిర్ధారణ నేరం — మూడు సంవత్సరాల జైలు శిక్ష తప్పదు హెచ్చరిక

**పెద్దపల్లి, అక్టోబర్ 24 (డీడీ9 వార్త):**

పెద్దపల్లి పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె డా. ప్రసాద్ మెమోరియల్ లీలావతి నర్సింగ్ హోమ్, శ్రీదేవి హాస్పిటల్, రమ హాస్పిటల్ లలోని స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. రిజిస్టర్డ్ గైనకాలజిస్టులే స్కాన్‌లు చేస్తున్నారా, గర్భిణీల రికార్డులు మరియు ఫారం-ఎఫ్ సరిగా నింపబడుతున్నాయా అనే అంశాలపై విపులంగా పరిశీలన జరిపారు. అదేవిధంగా, "ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు" అనే బోర్డులు ప్రతి స్కానింగ్ సెంటర్‌లో స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఆడ పిల్లలు తక్కువగా పుడుతున్నాయి. లింగ నిర్ధారణ చట్టప్రకారం తీవ్రమైన నేరం. లింగ నిర్ధారణ చేసినా, చేయించుకున్నా — మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.10,000 జరిమానా తప్పదు, అని డా. వాణిశ్రీ హెచ్చరించారు. ఆమె మాట్లాడుతూ... పుట్టబోయే పిల్లలు ఆడైనా, మగైనా సమానమే. ఆడవారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. సంతానం లేని వారి సంఖ్య పెరుగుతున్న సమయంలో, ఆడ పిల్లలు వద్దు అనుకోవడం మహాపాపం, అని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ స్కానింగ్ కేంద్రంలో నైనా లింగ నిర్ధారణ చేసినట్టు రుజువు అయితే కఠిన చర్యలు తీసుకుంటాం, అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డా. లక్ష్మీ భవానీ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఎస్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు సన్మానం

- క్రీడా రంగంలో విశిష్ట సేవలకు పీఈటీ ఎం. సుదేశ్ కుమార్ కు ఘన సన్మానం

**పెద్దపల్లి, అక్టోబర్ 24 (డీడీ9 వార్త):**

ఈ నెల 22, 23 తేదీల్లో జేఎన్టీయూ సెంటినరీ కాలనీ క్రీడా మైదానంలో నిర్వహించిన అండర్14 మరియు అండర్17 క్రికెట్ ఎస్జీఎఫ్ పెద్దపల్లి జిల్లా ఎంపిక పోటీల సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్ కుమార్ సీనియర్ పీఈటీ ఎం. సుదేశ్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. క్రీడారంగంలో, ముఖ్యంగా క్రికెట్ మరియు అథ్లెటిక్స్‌లో విశిష్ట సేవలు అందిస్తూ, అనేకమంది విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దినందుకు ఈ గౌరవం లభించింది. సుదేశ్ కుమార్ గారు 19881990లో జడ్పీ ఎన్టిపీపీ స్కూల్, 19911997లో శ్రీ వాణినికేతన్, గోదావరిఖని, 1997 నుండి 2025 వరకు సెయింట్ క్లేర్, ఎన్టిపిసి లో 29 సంవత్సరాలపాటు పీఈటీ మరియు కోచ్‌గా సేవలందించారు. ఇటీవల పదవీ విరమణ పొందిన ఆయన ప్రస్తుతం శ్రీ ఆపిల్ కిడ్స్, గోదావరిఖని లో పీఈటీగా కొనసాగుతున్నారు.







ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్ కుమార్, సీనియర్ పీఈటీ కృష్ణారెడ్డి, ఎస్జిఎఫ్ సెక్రటరీ లక్ష్మణ్, కోచ్‌లు కోలరాజు, శ్రీనివాస్, జావీద్, శంకర్, నక్క శ్రీను, ఓదేలు తదితరులు పాల్గొన్నారు. సమావేశం ముగింపులో సుదేశ్ కుమార్ ని అందరూ అభినందించి, ఆయన కృషి భవిష్యత్తు తరాల విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని ఆత్మహత్య

- **గురుకుల పాఠశాలలో విషాదం**
- **కన్నీరు మున్నీరుగా విలపించిన తల్లిదండ్రులు,తోటి విద్యార్థులు**



**హన్మకొండ,అక్టోబర్24,(డిడి9 వార్త):**

అనుమానాస్పద స్థితిలో గురుకుల పాఠశాలవిద్యార్థిని శుక్రవారం ఆత్మహత్య చేసుకున్న సంఘటన హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పీవీ రంగారావు వంగర గురుకుల పాఠశాలలో విషాద సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పీవీ రంగారావు వంగర గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని వనం శ్రీ వర్షిని డార్మిటరీ రూములో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది సహ విద్యార్థులు గమనించి సిబ్బందికి సమాచారం ఇవ్వగా, అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా వర్షిణి స్వస్థలం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామం ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో పాఠశాలలో విషాద వాతావరణం నెలకొంది. తల్లితండ్రులు తోటి విద్యార్థులు విలపిస్తున్న తీరు అందరినీ కలిచివేసింది దీంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి

## "జనంబాట" కార్యక్రమం

- **నిజామాబాద్ నుండి ప్రారంభం**
- **షెడ్యూల్‌ను ప్రకటించిన తెలంగాణ జాగృతి**

**నిజామాబాద్,అక్టోబర్ 24,(డిడి9 వార్త)**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరుగుతున్న "జనంబాట" కార్యక్రమం శనివారం నిజామాబాద్ పర్యటనతో ప్రారంభమవుతోంది అని శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేసేరు ,ప్రజా సమస్యలను వినడానికి, ప్రజలతో నేరుగా మమేకం కావడానికి ఉద్దేశించిన ఈ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ జాగృతి ప్రకటించింది.

**జనంబాట పర్యటన మొదటి రోజు షెడ్యూల్**

- ఉదయం 9:00 గంటలకు – హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయం నుండి బయలుదేరి,
- ఉదయం 9:30 గంటలకు – అసెంబ్లీ ఎదుట గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తారు. అనంతరం మీడియాతో మాట్లాడుతారు.
- మధ్యాహ్నం 1:00 గంటలకు – ఇందల్వాయి టోల్ గేట్ వద్ద తెలంగాణ జాగృతి శ్రేణులు ఘన స్వాగతం పలుకుతారు.
- మధ్యాహ్నం 1:30 గంటలకు – ఈనాడు ఆఫీస్ నుండి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుంది.
- మధ్యాహ్నం 2:00 గంటలకు – నిజామాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయానికి చేరుకుని తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులర్పించి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు.
- మధ్యాహ్నం 4:00 గంటలకు – నవీపేట్ మండలం యంచ గ్రామంలో గోదావరి వరద ముంపు బాధితులతో సమావేశం.
- సాయంత్రం 6:00 గంటలకు – నందిపేట్ మండలం సీహెచ్. కొండూరులోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్న లక్ష్యంతో జాగృతి చేపట్టిన జనంబాట యాత్ర రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.







## 40 ఏళ్ల పాత సొసైటీ భవనం శిథిలావస్థలో — ప్రజల ప్రాణాలకు ప్రమాదం!

- **ఎల్కలపల్లి గ్రామ ప్రజల ఆందోళన – అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞప్తి**

**పెద్దపల్లి, అక్టోబర్ 24(డీడీ9 వార్త):**

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల పరిధిలోని ఎల్కలపల్లి గ్రామంలో సుమారు 40 ఏళ్ల క్రితం నిర్మించబడిన పాత సొసైటీ భవనం ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. భవనం గోడలు చీలిపోవడం, పైకప్పు కూలిపోయే స్థితికి రావడంతో గ్రామ ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ భవనం పక్కనే ప్రభుత్వ పాఠశాల, గ్రామపంచాయతీ కార్యాలయం మరియు ప్రజల తాగునీటి కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ప్రతిరోజూ విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఈ మార్గం గుండా వెళ్తుండడంతో ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల ఈ శిథిల భవనంలో పాములు, విషజంతువులు తిరుగుతున్నట్లు గుర్తించడంతో ప్రజలలో భయం పెరిగింది. రాత్రివేళ పిల్లలు, మహిళలు ఆ ప్రాంతం దాటడానికి కూడా భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో, గ్రామస్థులు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూవ్‌మెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్ మాట్లాడుతూ... ఎల్కలపల్లి గ్రామంలోని ఈ పాత సొసైటీ భవనం ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదంలో ఉంది. ప్రజల ప్రాణాల భద్రత కోసం జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు సమర్పించాం. అధికారులు తక్షణమే స్థలాన్ని పరిశీలించి, అవసరమైతే భవనాన్ని కూల్చివేసి ప్రజా ప్రయోజనాలకు పునర్నిర్మించాలని విజ్ఞప్తి చేశాం అన్నారు. గ్రామ ప్రజలు కూడా అధికారులు వెంటనే స్పందించి ప్రజల భద్రత కోసం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. స్థానికులు పేర్కొంటూ, ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా వెంటనే భవనాన్ని కూల్చివేయాలి. పిల్లలు, ప్రజల ప్రాణాలు మించి ఏమీలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.



## డ్రగ్స్ నిర్మూలనపై విస్తృత ప్రచారం..

- **ప్రజల్లో చైతన్యం దిశగా పోలీసులు అడుగులు..**
- **దుర్గ ఓబీ కంపెనీలో కార్మికులకు అవగాహన సదస్సు..**

**మణుగూరు, అక్టోబర్ 24, డిడి9 వార్త**

నిషేధిత గంజాయి, డ్రగ్స్ నిర్మూలన పై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విస్తృత ప్రచారం చేపట్టిన మణుగూరు సబ్ డివిజన్ పోలీసులు ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దుర్గ ఓబి కంపెనీలో శుక్రవారం కార్మికులకు, డ్రైవర్లకు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి జీవితాలను చిన్నబిన్నం చేస్తోందని, మాదకద్రవ్యాల బారిన పడకుండా కార్మికులందరూ డ్రగ్స్ నిర్మూలనకు ముందుకు రావాలని సూచించారు. శుక్రవారం మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దుర్గ ఓబి కార్మికులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మణుగూరు సబ్ డివిజన్లో ప్రజలు, యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా డ్రగ్స్ పై ప్రజల్లో చైతన్యం యుద్ధం చేస్తున్నామన్నారు. గాంజా, ఇతర మారకద్రవ్యాల వినియోగం వలన భవిష్యత్తు నాశనం అవుతోందని, మీ పిల్లలు కూడా మీ అలవాట్లను నేర్చుకునే ప్రమాదం ఉందని, నువ్వు చేసే తప్పుకు మీ కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. ఒక్క పోలీస్ శాఖతోనే దీని నిర్మూలన కాదని.. ప్రతి ఒక్కరి సహకారం కావాలన్నారు. డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం అనంతరం డిఎస్పి రవీంద్ర రెడ్డి ఓబీ సిబ్బంది, కార్మికులతో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్మికులు నివాసముండే ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తో పాటు ఎస్సై నగేష్, పోలీస్ సిబ్బంది, ఓబీ కంపెనీ యాజమాన్యం ముత్తు, హరి, వినోద్ తదితరులు.



# జాగృతిలో కొత్త శక్తి!

- **సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా అందె సదానందం**
- **రామగుండం నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగిన జాగృతి సీనియర్ లీడర్**
- **13 ఏళ్ల అంకితభావ సేవలకు గుర్తింపుగా రాష్ట్ర స్థాయి బాధ్యతలు**

**పెద్దపల్లి, అక్టోబర్ 24(డీడీ9 వార్త):**

తెలంగాణ జాగృతి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా గోదావరిఖని కి చెందిన జాగృతి సీనియర్ నాయకుడు అందె సదానందం ని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ రోజు అధికారికంగా నియమించారు. గత 13 సంవత్సరాలుగా తెలంగాణ జాగృతిలో సాంస్కృతిక, సామాజిక రంగాలలో సేవలు అందిస్తూ, సంస్థ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న అందె సదానందం కృషిని గుర్తిస్తూ ఈ గౌరవప్రదమైన బాధ్యత అప్పగించడం జరిగింది. సదానందం చాలా కాలం పాటు రామగుండం నియోజకవర్గ కన్వీనర్‌గా విధులు నిర్వర్తించారు. ఆ తర్వాత పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేస్తూ జాగృతి కార్యక్రమాలను బలోపేతం చేయడంలో విశేష పాత్ర పోషించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కూడా ఆయన జాగృతి కార్యకర్తలను ప్రేరేపించి, సాంస్కృతిక విభాగం ద్వారా రాష్ట్ర భావజాలాన్ని ప్రజల్లోకి చేర్చడంలో కీలక పాత్ర వహించారు. జాగృతి సాంస్కృతిక విభాగం ద్వారా రాష్ట్రంలోని యువతలో తెలంగాణ ఆత్మను మేల్కొలిపే ప్రయత్నాలు, జానపద కళలు మరియు సాంప్రదాయ కళాకారులకు గుర్తింపు కల్పించే కార్యక్రమాలు సదానందం నాయకత్వంలో మరింత ఉత్సాహంగా సాగనున్నాయి. ఈ సందర్భంగా అందె సదానందం గారు మాట్లాడుతూ... నాపై నమ్మకంతో సాంస్కృతిక విభాగం రాష్ట్ర



అధ్యక్షుడిగా నియమించిన మా నేత, మా ప్రేరణ కవితక్క కి హృదయపూర్వక ధన్యవాదాలు. ఆమె మార్గదర్శకత్వంలో జాగృతి సాంస్కృతిక విభాగాన్ని మరింత శక్తివంతం చేస్తాను. గ్రామీణ కళాకారుల ప్రతిభను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లే దిశగా కృషి చేస్తాను. జాగృతి స్ఫూర్తి తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం అవుతుందని విశ్వసిస్తున్నాను అని పేర్కొన్నారు. సదానందం నియామకంతో జాగృతి కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా జాగృతి నాయకులు, అభిమానులు, సాంస్కృతిక విభాగ సభ్యులు ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.



## పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

**కాటారం అక్టోబర్ 24 (డిడి 9 వార్త )**

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు భూపాల్ పల్లి జిల్లా మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. ఐ పవన్ కుమార్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో జరిగే రోజు వారి విధులు, కేసుల గురుంచి, స్టేషన్ లో మైంటైన్ అయ్యే రికార్ధుల గురుంచి , డయల్ 100 ప్రాముఖ్యత, సైబర్ నేరాలు జరిగినపుడు 1930 ఎలా సంప్ర దించాలి అన్న విషయాల మీద అవగాహనా కల్పించటం జరిగింది.

ఈ కార్యక్రమం లో ఎస్.ఐ తోపాటు సెకండ్ ఎస్.ఐ, సాయి శశాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో గంజాయి స్మగ్లర్?

- **లక్ష రూపాయల విలువైన గంజాయి స్వాధీనం ..?**

**అక్టోబర్ 24 డిడి 9 వార్త వెంకటాపు-రం (నూగురు)**





వెంకటాపురం పోలీసుల అదుపులో ఓ గంజాయి స్మగ్లర్ ఉన్నట్లు సమాచారం. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం మధ్యాహ్నం రామచంద్రాపురం గ్రామ సమీపంలో అటువైపుగా వస్తున్న ద్విచక్రవాహనదారున్ని వాహనం ఆపి తనిఖీ చేయగా అతని వద్ద ఉన్న బ్యాగులో గంజాయి లభించినట్లు తెలిసింది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఈ వ్యక్తి గత కొంతకాలంగా ఈ ప్రాంతంలోనే గంజాయిని తీసుకొచ్చి స్థానిక యువకులకు విక్రయిస్తున్నట్లు సమాచారం. గంజాయి పట్టుకున్న సమాచారాన్ని పోలీసులు ఇంకా వెల్లడించలేదు. సదరు ఆంధ్ర ప్రాంతానికి చెందిన గంజాయి స్మగ్లర్ను పోలీసులు విచారిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. సదరు గంజాయి స్మగ్లర్ను శనివారం అరెస్టు చూపించే అవకాశం ఉన్నది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**చాప కింద నీరు లా విస్తరిస్తున్న గంజాయి వ్యాపారం**

ఎక్కడో మైదాన ప్రాంతాల్లో జరిగే గంజా వ్యాపారం ఇప్పుడు ఏజెన్సీ ప్రాంతాలైన వెంకటాపురం వాజేడు మండలాలకు విస్తరించడం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వెంకటాపురం వాజేడు మండలాల్లో యువతని కేంద్రంగా చేసుకొని కొన్ని ముఠాలు గంజాయి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయని.. దీనివల్ల యువత గంజా కి అలవాటు పడి తమ బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని.. ఇక్కడ ప్రజలు వాపోతున్నారు. దీనిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి గంజా వ్యాపారుల ఆటకటించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**పోలీసులకు మండల ప్రజల విజ్ఞప్తి**

ఈ నేపథ్యంలో, పోలీస్ అధికారులు ఈ గంజాయి ముఠాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, గంజాయి వ్యాపారుల ఆటకట్టించాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. గంజాయి అక్రమ రవాణా చేసే వ్యక్తులను కఠినంగా శిక్షించడం ద్వారానే ఈ మహమ్మారిని అరికట్టవచ్చని అభిప్రాయపడుతున్నారు.



## మిడ్ డే మీల్ ప్రోగ్రాం అమలు లో వైఫల్యం

- **విద్యార్థుల పొట్టకొడుతున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు**
- **పట్టించుకోని ఎంఈఓ**
- **తక్షణమే వీరిపైన చర్యలు తీసుకోవాలనీ పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు :ముసలి సతీష్**

**చర్ల, అక్టోబర్ 24 ( డిడి 9 వార్త )**

ఈరోజు చర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రగతి శీల యువజన సంఘం ( పివైఎల్) యువకులు సందర్శించారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్‌మాట్లాడుతూ... ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ( మిడ్ డే మీల్ ప్రోగ్రాం ) మెనూ ప్రకారం అమలు చెయ్యడం లేదని, పాఠశాలలు ప్రారంభం అయ్యి దాదాపు ఐదు నెలలు కావోస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా రోజు నీళ్ల చారుతో భోజనం పెడుతున్నారనీ విద్యార్థులకు ప్రతి శుక్రవారం గుడ్డు పెట్టాలి కానీ ఐదు నెలల నుండి ఏ రోజు కూడా గుడ్డు పెట్టలేదనీ వారు అన్నారు. ఈ విషయం ఎంఈఓ కు తెలిసినా పట్టించుకునే పరిస్థితి లేదు. దీనిపై డీఈవో సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేసారు. విద్యార్థులకు దాదాపు రెండు సంవత్సరాల నుండి త్రాగడానికి మంచినీటి సదుపాయం లేక విద్యార్థులు తీవ్ర అవస్థలుపడుతున్నారని అన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లు, పాఠశాల యాజమాన్యం మాట వినే స్థితిలో లేకపోవడంతో పాఠశాల యాజమాన్యమే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డిస్తున్నారు. కావున తక్షణమే సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల యువజన సంఘం నాయకులు డిమాండ్ చేసారు. లేని యడల విద్యార్థులను ఐక్యం చేసి ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువకులు మరియు నాయకులు కొట్టె నవీన్ రెడ్డి, పెద్దిరెడ్డి సంతోష్,వినోద్, కిషోర్ పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల స్థానంలో ప్రజల తరపున నిలుస్తున్నది తెలంగాణ జాగృతి

- **నల్లమాస శ్రీకాంత్ గౌడ్**

**హైదరాబాద్ ,అక్టోబర్ 24,(డిడి9 వార్త):**

ప్రతిపక్షాల స్థానంలో ప్రజల తరపున నిలుస్తున్నది తెలంగాణ జాగృతి అని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నల్లమాస శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం జాగృతి కార్యలయం లో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా సమావేశం లో అన్నారు.శనివారం ప్రారంభం కానున్న “జనం బాట” కార్యక్రమం నిజామాబాద్ నుండి ప్రారంభం కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కవితక్క కు ఎక్కడకు వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అని,కవితక్క చేస్తున్న కార్యక్రమం బ్లాక్ బస్టర్ అవుతుందని చెప్పుకొచ్చారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా సమస్యలను లేవనెత్తాల్సిన ప్రధాన బాధ్యత ప్రతిపక్షాలపై ఉంది అయినప్పటికీ ప్రస్తుత రాజకీయాలు వాస్తవానికి భిన్నంగా ఉండడం, ప్రజల ఆవేదనలపై ప్రతిపక్షాలు మౌనం వహిస్తున్నాయని అందుకే అవి పక్కకు తొలగి ప్రజల తరపున నిజమైన పోరాటం తెలంగాణ జాగృతి సాగిస్తుందన్నారు.

